Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 233 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :233 | బుధవారం 20 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4




## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై

# చర్యలకు ప్రత్యేక చట్టం

- వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభద్రతావాభానికి గురి చేస్తున్నారు
- ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు
- శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ జరుగుతోంది
- రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత.




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచా రాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు.ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే - మిగతా3లో

## పేదరికంపై పీ4

# అస్త్రం



- పీ4.. సమాజానికి తిరిగి ఇవ్వాలనే 'గివ్ బ్యాక్' సిద్ధాంతం
- పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే.
- పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలి
- గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలి
- సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళ వారం ప్రారంభించారు. పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గ దర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇవాళ పీ4 పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని - మిగతా3లో






## అమెరికా సుంకాల ప్రభావం.. రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

- టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు
- ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే
- ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు



## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

- 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం
- నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదికలో వెల్లడి



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- ఇండియా కూటమి తరపున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

# సమాచారహక్కు చట్టంపై అవగాహన



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**
ఎస్ఆర్ పురం మండలంలోని పిళ్ళారికుప్పం గ్రామంలో, 19–తేదీ మంగళవారం రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమంలో రైతులకు వారు ప్రభుత్వ కార్యాలయాలకు దాఖలు చేసే అర్జీలు ఎలా సమర్పిం చాలో, ఏ అంశాలపై సమాచారం కోరవచ్చో, సమాధానం ఎన్నిరోజుల్లో లభించవచ్చో వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది. అదేవిధంగా అర్జీలు సమర్పించే పద్ధతులు, అప్లికేషన్ ఫీజు, అప్పీల్ ప్రక్రియ, మరియు పౌరులకు లభించే చట్టబద్ధ హక్కుల గురించి రైతులకు తెలియజేయబడింది.పట్టు పరిశ్రమశాఖ చిత్తూరు జిల్లా సహాయ సంచాలకురాలు కే. గీత ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రతిపౌరుడికి ఉన్న శక్తివంతమైన సాధనం. దీని ద్వారా ప్రభుత్వ పనితీరులో పారదర్శకత వస్తుంది. రైతులు తమ సమస్యలకు సంబంధించిన సమాచారం తెలుసుకొని,సమయానికి పరిష్కారం పొందగలరు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అధికారులు ఎం. గణేషు, డి.వెంకటలక్ష్మమ్మ మరియు రైతులు, పట్టు పరిశ్రమ శాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుమారుడిపై తండ్రి కొడవలితో దాడి



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు19:**
కుమారుడిపై తండ్రి కొడవలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు... మండలంలోని పెద్ద కొండా మరి గ్రామానికి చెందిన అంజప్ప పక్క గ్రామంలో ఓ మహిళతో గత 15 సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కుదుర్చుకున్నాడు, అప్పటి నుంచి ఇంటికి రాకుండా చౌడేపల్లిలో సంత గేటు వద్ద టైలరింగ్ వృత్తి చేసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డుల మార్పిడి సంద ర్భంగా అతని పేరు రేషన్ కార్డులో మార్చి రాసుకున్నాడు దీంతో ఇదేమిటని అంజప్ప కుమా రుడు విజయ్‌కుమార్ అమరావతి అల్లుడు వెంకటరమణలు వెళ్లి ఇదేమిటని ప్రశ్నిస్తే తండ్రి అంజప్ప కోపోద్రికుడై కొడవలి కత్తెరలతో తమపై దాడి చేసినట్లు వారు వివరించారు. గాయాల పాయలైన తమను స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలని ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# ఐక్యత,ఆర్థిక స్వావలంబనను సాధించాలి

### రాజ్యాధికారం వైపు అడుగులేయాలి
### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
### జాతీయ బిసి సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్ కు సంఘీభావం
### టిడిపికి బీసీలే వెన్నుముక అన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు




**చిత్తూరు (ఢిల్లీ), చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**
ఐక్యత, ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేయగలమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు.ఢిల్లీ,తెలంగాణ భవన్లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్కు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు.., సహచర ఎంపీలతో కలిసి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికశాతం బీసీలున్నారని గుర్తు చేశారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీల మధ్య లోపించిన అనైక్యత వల్లే ఇప్పటివరకు రాజ్యాధికారం వైపు అడుగులు వేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆర్థికంగా వెనుకబాటుకు గురవడం కూడా ప్రధాన కారణం అన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలలో నెలకొన్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకొని, ఐక్యతను, ఆర్థిక స్వావలంబనను సాధించడం పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకను గుణంగా, బీసీ, ఎస్సీ, ఎస్టీలు.. రాజ్యాధికారం వైపు అడుగులేయ గలరని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. అదే అంబేద్కర్ కు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఇకపోతే బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరకు అన్ని సామాజిక వర్గాలను ఆదరించి, సమన్యాయం చేశారని, అదే తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) రాజ్య సభ్యులు బీదా మస్తాన్ రావు,రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పి4 పథకం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం



**చిత్తూరు(ఢిల్లీ),చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**
నిరుపేదలలేని సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరుపార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, సంకల్ప బలానికి నిదర్శనం అన్నారు. పి4 పథకంలో భాగంగా, రాష్ట్ర రాజధాని మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్న నేపథ్యంలో, ఈ శుభ పరిణామం పై., ఢిల్లీపార్లమెంట్ సమావేశాలకుహాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .,సోమవారం హర్షవ్యక్తం చేశారు.సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు. గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలనే ఆశయంతో తమప్రభుత్వం శ్రీకారం చుట్టిన పీ–4 కార్యక్ర మానికి ప్రవాసాంధ్రులు చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసినవిజ్ఞప్తి అభినందనీయ మన్నారు.విదేశాలలోని తెలుగు వారు మాతృభూమి రుణాన్ని తిరిగి చెల్లించడానికి పీ–4 పథకం సబబై నదన్నారు. ఇది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపు తుందని ఆనందంవ్యక్తం చేశారు. సరైన నాయకుని పాలనలో రాష్ట్రం ఎలా ముం దుకెళ్లాలో, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.తన చేతుల ద్వారా చేసి..,నిరూపిస్తు న్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

### విద్యార్థులకు చెస్, క్యారం బోర్డ్, బాల్స్,బ్యాట్లు,

# క్రీడాపరికరాలు పంపిణీ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని లోబావి గిరిజన కాలనీలోనీ పాపా సుభద్రమ్మ పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 40 మంది విద్యార్థులకు చెస్, క్యారం బోర్డ్, బాలు, బ్యాట్లు, క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది గరికపాటి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైన ఉద్దేశంతో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హెల్పింగ్ హ్యాండ్ సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ అదేవిధంగా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఉద్దేశంతో క్రీడా పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం హర్షినియమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, బాబా ఫరీద్, నెల్లూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిని

# పరిశీలించిన కమిటీ సభ్యులు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్19:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఆసుపత్రిని హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆసుపత్రి పరిసరాలను సంద ర్శించి, రోగులతో సంభాషించారు. అలాగే, రోగుల బంధువులకు పంపిణీ చేస్తున్న ఆహారనాణ్యతను పరిశీలించి సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆసుపత్రిని అభివృద్ధి పదంలో తీసుకుపోవాలని స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని, వారి సూచనలమేరకు కమిటీ సభ్యులు ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని. ఆసుపత్రి సేవలు,రోగుల సంక్షేమంపట్ల హెచ్.డి.ఎస్ కమిటీనిబద్ధతతో పనిచేస్తుందని. ఆసుప త్రి సౌకర్యాలు,సేవలను మెరుగుపరచడా నికి సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎస్ సభ్యులు గరికపాటి రమేష్ బాబు, కుమార్, వినయ్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# రాక్ మెన్ పరివర్తన్ ఫౌండేషన్ త్రాగునీటి ట్యాంక్ వితరణ





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**
శ్రీకాళహస్తి ఏర్పేడు మండలం పాగాలి గ్రామం నందుగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ట్యాంకు కొరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి, సూచనలతో వెనువెం టనే ఆ పాఠశాలకు వాటర్ ట్యాంకు సదుపాయం చేస్తూ, ఆ పాఠశాలకు అవసరమైనటువంటి విద్యా సామాగ్రిని అందించారు. రాక్‌మెన్ యాజమాన్యంవారు మాట్లాడుతూ బావిభారత దేశ పౌరులు ఉన్నతమైనటువంటి మార్గలో నడవాలంటే విద్యఎంతో అవసరమని విద్యార్థులు ఎంతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు.

# కరాటేపోటీల్లో విజయవాణి విద్యార్థి ప్రతిభ




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**
శ్రీకాళహస్తిపట్టణంలోని విజయవాణి ఈ టెక్నో ,ఒలంపియాడ్ పాఠశాలలో 9వ తరగతి చదువ ్తున్న చంద్రమౌళి కరాటేలో ప్రతిభ చూపాడు. చెన్నైలో ఈ నెల 17న నిర్వహించిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో ద3వ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శ్యామలారెడ్డి చంద్రమౌళిని అభినందించి కారటే గురువుకు కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకుప్రేరణగానిలుస్తాయని క్రమశిక్షణ,కష్టపడి పనిచేయడం,ప్రతిభతో చదువులోనే కాకుండా సహవిద్య కార్యక్రమాల్లోను ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

### వినాయక చవితి మండపాలకు

# అనుమతి తప్పనిసరి డి.ఎస్.పి నరసింహమూర్తి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**
శ్రీకాళహస్తి వినాయక చవితి సందర్భంగా వినాయకవిగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చింది. పోలీసులు అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని డీఎస్పీ కే.నరసింహ మూర్తి ఒకప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు శ్రీకాళహస్తి ఆర్డిఓ ద్వారా సింగల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే విధంగా ఏర్పాటు చేశారు. సింగిల్ విండో ద్వారా వినాయక మండపాలు ఏర్పాటు కోసం ఆర్డీవోకి కమిటీ వివరాలు,ఏప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు. అనే చిరునామా, పోలీసు స్టేషన్ పరిధి,విగ్రహానికి సంబంధించిన వివరాలు అందజేయాలి, నిమజ్జనం ఎక్కడచేస్తారు. ఎప్పుడు చేస్తారు.ఎప్పుడు తీసుకెళతారు అనేది కూడా దరఖాస్తులో పూర్తిచేయాలి. వినాయక విగ్రహాలు రహదారులపై ఏర్పాటు చేయరాదని, వాహనాల రాకపో గాలకు అంతరాయం కలిగించరాదన్నారు. అదేవిధంగా వినాయక చవితిలో డీజేలకు టపాకాయలకు అనుమతి లేదు. పండగ సందర్భంగా ఇతర మతస్థులను కించపరచడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాము. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తప్పదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి కే. నరసింహమూర్తి హెచ్చరించారు. పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

### ఆంజనేయపురం వద్ద వాహన తనిఖీల్లో

# పట్టుబడ్డ 20 ఎర్రచందనం దుంగలు

### రెండు కార్లు స్వాధీనం,ఒక స్మగ్లరు అరెస్టు




**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు19 :**
కరకంబాడీ–మామండూరు మార్గంలో ఆంజనేయపురం వద్ద వాహనాల తనిఖీల్లో 20 ఎర్రచందనం దుంగలు పట్టుబడ గా,రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి నుంచి మామండూరు రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు.మంగళవారం తెల్ల వారుజామున రెండు కార్లువేగంగా వస్తుండగా, అడ్డుపడి ఆపారు.ఒక వాహనంలోని డ్రైవర్ పారిపోగా మరో వ్యక్తిని పట్టు కున్నారు.వాహనాలు తనిఖీ చేయగా, వాటిలో 20 ఎర్రచందనందుంగలు లభిం చాయి. పట్టుబడిన వ్యక్తిని కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దుంగలు, వాహనాలతో సహా పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యాక్సినేషన్ పై అవగాహన కార్యక్రమం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు19 :**
తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణనాయక్ ఆదేశాల మేరకు రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆద్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు 5 నుంచి7 సంవత్సరాల వయస్సు గల వారికి ఇచ్చే 2వ డిపిటి బూస్టర్ డోసులు మరియు 10సం"లు, 16 సం"ల వయసు గలవారికి ఇచ్చే టీడీ అదనపు డోసుల ప్రత్యేక వాక్సినేషన్ పై రేణిగుంటలోని శ్రీవిద్య ఇంగ్లీష్మీడియం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వయసుగల పిల్లలు పాఠశాలలు, కళాశాలలలో చదువుతూ వాక్సిన్ వేయించుకోలేని పరిస్థితిలో ఉంటున్నారని,అలాంటి వారిని గుర్తించి ఎవరూ తప్పిపోకుండా 100%వాక్సి నేషన్ జరిగేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఈ ప్రత్యేక వాక్సినేషన్ కార్య క్రమం చేపట్టిందని హెల్త్ సూపర్వైజర్ కామరాజు పేర్కొన్నారు.ఈ వాక్సినేషన్ వలన విద్యార్థులకు మంచి ఆరోగ్యంతో పాటు డిఫ్తీరియా (కంఠసర్పి), పర్ట్యుసిస్ (కోరింతదగ్గు), టెటనస్ (ధనుర్వాతం) వంటి వ్యాధులపై వ్యాధి నిరోధక శక్తి లభి స్తుందని,ఎటువంటి అనారోగ్యం, ప్రాణ నష్టం గాని జరగదని హెల్త్ సూపర్వైజర్ కామరాజు తెలిపారు. కరస్పాండెంట్ మొహ్మద్ అరీఫ్ విద్యార్థుల తల్లి తండ్రులకు కూడా ఈ వాక్సినేషన్ గురించి తెలియజేసి విద్యార్థులకు వాక్సినేషన్ చేయిస్తానని, పాఠశాల యాజమాన్యం సహకారం ఎల్లప్పుడూ వైద్యఆరోగ్యశాఖకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం విజయలక్ష్మి, ఎమ్ఎల్హెచ్పీ పద్మ, ఆశాకకార్యకర్త విజయ, కరస్పాండెంట్ మొహ్మద్ అరీఫ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న –ఐసిడి ఎస్– సిఏపిఓ

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 19:**
వరదయ్యపాలెంమండలంలోనివరదయ్య పాలెం హెచ్ డబ్ల్యు అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాల పైన ఐసిడిఎస్ సిడిపిఓ దేవకు మారి బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. ముఖ్యంగా అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవ త్సరం పూర్తి అయిన తర్వాత వివాహం చేయవలెనని తక్కువ వయసులో వివాహం అయినట్లయితే తక్కువ బరువు కలిగిన పిల్లలు జన్మించడం వికలాంగులైన పిల్లలు జన్మించడం గర్భస్రావం జరగడం తల్లి బిడ్డ మరణాలు సంభవించడం లాంటి సంఘటనలు జరగవచ్చని కాబట్టి బాల్య వ్యవహారాలు చేయరాదని తెలియజేయడం జరిగినది. అలానే ప్రజా ప్రగతి ట్రస్ట్ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుటకు ప్రోత్సహించిన వారికి తల్లిదండ్రులకు చట్టపరమైన శిక్షలు విధిస్తారని బాల్య వివాహాల చట్టాల గురించి తెలియజేయడం జరిగింది. ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కోఆర్డినేటర్ ఎ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా 12 సంవత్సరాల నుంచి 21 సంవత్సరం వయసు కలిగిన బాల బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు గ్రామస్థాయిలో బాల్య వివాహాలు అనర్థాల పైన అవగాహన కలిగించాలని అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనూ మరియు కళాశాల స్థాయిలోనూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి తెలియజేస్తూ విద్యార్థులకు విద్య పైన ఆసక్తి పెరిగి వారంట వారి ఉపాధి కల్పించుకునే మార్గాలను తెలియజేస్తూ ఉన్నత స్థాయికి వచ్చిన తర్వాత వివాహం చేసుకునే



విధంగా ప్రోత్సహించడం వలన బాల్య వివాహాలకు సంబంధించి చట్టాల పైన అవగాహన కలిగించడం వల్ల బాల్య వివాహాలు అరికట్టవచ్చునని తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ జ్యోతి, ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి వేణుగోపాల్, చెంచురామిరెడ్డి ,ఈశ్వరయ్య ఓంకార్ పాల్గొనడం జరిగినది.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు ప్రత్యేక చట్టం

-మొదటిపేజీ తరువాయి

చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు.ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,నేతన్నలకు,నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్,స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ధి పొందారని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం




రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు.ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు.అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం-ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు:మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు సీఎం చంద్రబాబు.

పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**64 లక్షల మందికి పెన్షన్లు..**

'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**కరెంట్ చార్జీలను తగ్గించాం**

అగ్రిటెక్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం.

లాజిస్టిక్స్‌పైనా పెద్ద ఎత్తున శ్రద్ధ పెట్టాం.

ఇప్పుడు కరెంట్ చార్జీలను తగ్గించాం.

సొంత ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి సోలార్ వల్ల చేయగలుగుతున్నాం.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇచ్చాం.

704 సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో వాట్సాప్‌లో అందుబాటులోకి తెచ్చాం.

టెక్నాలజీని ఉపయోగించుకుంటే చాలా వరకూ ప్రయోజనం ఉంటుంది.

ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం ఇవ్వడం , గ్యాస్ , సోలార్ , డిజిటల్ కనెక్టివిటీ ఇవ్వడం వంటివి చేస్తున్నాం.

ఒక ఫ్యామిలీ ఒక ఎంట్రపెన్యూర్ అనే విధానం తీసుకున్నాం.

2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం.

2020 విజన్ డాక్యుమెంట్ చెప్పాం... ఇప్పుడు ఊహించిన దానికంటే ఎక్కవ హైదరాబాద్‌లో చూస్తున్నాం.

దేశంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం మరోసారి వైకుంఠపాళి ఆడకుండా ప్రజలు నమ్మకం ఉంచి కొనసాగిస్తే 2047 నాటికి నెంబర్ వన్ అవుతాం.

అట్టడుగున సమాజంలో ఉన్నవారు చదువు, వైద్యం కూడా పొందలేకపోతున్నారు.

ఒక వ్యక్తి ఒకేసారి 121 కేజీల బంగారం అంటే రూ.140 కోట్లు పీ4కు ఇచ్చారు.

అందరం ఓ రోజు చనిపోతాం ఎవ్వరూ శాశ్వతం కాదు.

కొంతమంది జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారు ...కొందరు దుర్వినియోగం చేసుకుంటారు.

చనిపోయాక కూడా పదిమంది గుర్తుపెట్టుకునే పనులు చేయాలి...అందుకే మానవత్వంతో ముందుకు పోవాలి.

సమాజం ఇచ్చిన అవకాశాన్ని నేనే సద్వినియోగం చేస్తున్నా... మీరు కూడా మీ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

సంపద సృష్టించాలి..

దానధర్మాలు చేయడం మనకు కొత్తకాదు.. మన పూర్వీకుల నుంచి వచ్చిన సాంప్రదాయం ఇది.

శక్తిమేరకు దానధర్మాలు చేస్తునే ఉంటారు... తూర్పు గోదావరిలో డొక్కా సీతమ్మ అన్నపూర్ణగా ఆకలి తీర్చారు.

డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధిగా ఎవరు వచ్చినా అన్నం పెట్టిన దాతగా చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.

హెచ్‌సీఎల్ ఫౌండేషన్, కీర్తి , కిషోర్ కుమార్ , మెగా కృష్ణారెడ్డితో పాటు, నూజీవీడు సీడ్స్ నుంచి కొందరూ ఎన్నారైలు తమ ఆలోచనలు చెప్పారు.

ఐర్లాండ్ నుంచి వచ్చిన కార్తికేయను అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన నుంచి చదివిస్తే ఇప్పుడు గుర్తుపెట్టుకుని వచ్చి భాగస్వామి అవుతామంటున్నారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రెండు శాతం వరకూ తీసుకువచ్చారు.

దేశంలో సంపద సృష్టించడం చాలా కష్టంగా ఉండేది.

ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం సులభమైంది.

మంచి రోడ్లు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్‌లు బాగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం...**

త్వరలోనే అమెరికా, చైనా తర్వాత భారత్ త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది.

రూ. 33వేలకోట్లు పెన్షన్‌ల రూపంలో పేదలకు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. పేదల సేవ పేరుతో ఇంటికే వచ్చి అధికారులు వీటిని అందిస్తున్నారు.

ఆగస్టు 1వ తేదీన పెన్షన్‌లు, ఆగస్టు 4వ తేదీన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద పిల్లలకు ఫీజులు ఇచ్చాం ఏడుమంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం ఇచ్చాం.

ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేశాం.. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చాం.

ఆడపిల్లలు స్కూలుకు, వ్యాపారాలకోసం వెళ్లడం, దేవాలయాలకు వెళ్లడం, తదితర కార్యక్రమాలకు ఫ్రీ బస్సు ఉపయోగపడుతుంది.

ఎన్నికల్లో ఓట్ల కోసం స్త్రీ శక్తి కాదు... వారు బయటకు రావడం వల్ల ఏపీలో ఆర్థిక విప్లవానికి వీరు మార్గదర్శకులు అవుతారు.

నా తల్లికి పొగచూరిన పొయ్యి నుంచి వచ్చే పొగ వల్ల ఆరోగ్యానికి గురయ్యారు.

ధరలు పెరుగుతున్నాయిని మహిళలు తిరిగి కట్టెల పొయ్యికి వెళ్లకూడదనే మూడు సిలిండర్‌లు దీపం- 2 పథకం కింద ఇచ్చాం.

నేను ఇచ్చే పథకాలు వినియోగించగలిగితే మీ ఆదాయమే ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది.

ఐటీ రంగంలో భార్యభర్తలు ఉంటే వారిలో 80 శాతం మందికి భార్యలకే ఎక్కువ జీతం ఉంటుందని తేలింది.

ఏపీలో జనాభా తగ్గిపోతుంది... గతంలో జనాభా పెరుగుతుందని 1995 తర్వాత చెప్పాం.. ఇప్పుడు రివర్స్ ప్రమోట్ చేస్తున్నాం.

ఖర్చులు పెరగడంతో చాలామంది పిల్లలను కనడం కూడా మానేస్తున్నారు.

యూరప్ , చైనా, జపాన్లు మన మీద ఆధారపడుతున్నారు... వారికి మిషన్లు ఉన్నాయి. వాటి ఆపరేషన్‌కు మనుషులు మనవద్ద నుంచి వెళ్తున్నారు.. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుండటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించినప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయినా వారు పార్టీ లైన్ ను థిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను థిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటున్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఎమ్మెల్యేలూ ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపోవడం ఖాయమట. ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.

## మరింత మెరుగ్గా.. బీసీ హాస్టళ్ల నిర్వహణ

**అమరావతి :** కార్పొరేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా, సొంతింటిని మరిపించే సౌకర్యాలతో బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిధులు, పరికరాలు అందించడమే కాకుండా మంచి పనితీరు కనబరిచే హాస్టళ్లకు మార్కులు వేయనుంది. అత్యధిక మార్కులు సాధించిన హాస్టళ్ల వార్డెన్లకు బదిలీలు, పదోన్నతల్లో ప్రాముఖ్యతనిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,110 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో 747 ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, 363 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. 660 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో ఉండగా,. మిగిలిన 450 హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. 104 బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లను ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన రూ.76.38 కోట్ల డైట్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. వసతి గృహాల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్.ఆర్.ఎస్.) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టి పారదర్శకతకు పెద్దపీట వేసింది. వసతి గృహాల భవనాల్లో మరమ్మతులకు రూ.13.10 కోట్లు మంజూరు చేసింది. డీఎంఎఫ్, సీఎస్ఆర్ ఫండ్స్, ఇతర వనరుల ద్వారా రూ.20 కోట్లకు పైగా జిల్లా కలెక్టర్ల ద్వారా సమీకరించి, వసతి గృహాల్లో మరమ్మతులు, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించింది. వసతి గృహాలకు అవసరమైన వంట పాత్రలతో పాటు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు రూ.18 కోట్లు అందజేసింది. వసతి గృహ పిల్లలకు సన్నబియ్యంతో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోంది. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేసింది. క్రీడల్లో ప్రోత్సాహంలో భాగంగా వసతి గృహాల విద్యార్థులకు త్వరలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయనుంది. అన్ని వసతి గృహాల్లోనూ విద్యార్థుల రక్షణ, సౌకర్యార్థం సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టింది. కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమ నిధులతో తమ నియోజక వర్గాల్లో ఉన్న బీసీ హాస్టళ్లలో అభివృద్ధి పనులు చేపట్టారు. ఎంపీలు బస్తిపాటి నాగరాజు, కలిశెట్టి అప్పలనాయుడు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయల చొప్పున బీసీ హాస్టళ్ల అభివృద్ధికి కేటాయించారు.

## తారక్‌కు టీడీపీ మధ్య.. వైసీపీ...

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యర్థులు చేసిన పని అంటూ ఎమ్మెల్యే ప్రసాద్ మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. అయినా సరే జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తగ్గలేదు. అనంతపురంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం విశేషం.జూనియర్ ఎన్టీఆర్ విషయంలో తెలుగుదేశం పార్టీలోఒక భిన్న అభిప్రాయం ఉంది. మొన్నటి ఎన్నికల ముందు వరకు జూనియర్ ఎన్టీఆర్ పార్టీలోకి వస్తే బాగుంటుందని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. కానీ జూనియర్ ఎన్టీఆర్ దగ్గరి వారిగా భావించే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ వ్యవహరించిన తీరు.. వారి విషయంలో జూనియర్ ఎన్టీఆర్ నియంత్రించలేకపోవడం.. చంద్రబాబు అరెస్టు సమయంలో స్పందించకపోవడం.. నారా భువనేశ్వరి పై వైసీపీ నేతల వ్యాఖ్యలను సరైన రీతిలో ఖండించకపోవడం.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో సైతం సరైన రీతిలో కామెంట్స్ చేయకపోవడం వంటి కారణాలతో జూనియర్ ఎన్టీఆర్ పై టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన భిన్న అభిప్రాయం ఏర్పడింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత లోకేష్ హవా పెరిగింది. పార్టీతో పాటు ప్రభుత్వంలో ఆయన పట్టు సాధిస్తూ వచ్చారు. అయితే లోకేష్ కు దగ్గర కావాలన్నా ఆలోచనతో ఉన్న నేతలు జూనియర్ ఎన్టీఆర్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. అందులో భాగమే అనంతపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు అంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి వెళ్లడం లేదు. సినిమాలపైనే పూర్తిగా ఫోకస్ పెట్టారు. పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. ఆర్ఆర్ఆర్ సినిమా వచ్చిన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ అమాంతం పెరిగింది. దానిని రక్షించుకునే పనిలో ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్. ఎటువంటి రాజకీయ వేదికలపై కానీ.. ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు కానీ చేయడం లేదు. వివాదాస్పదం అయ్యే వాటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. చాలా రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తన సొంత సోదరి ఎన్నికల్లో పోటీ చేసినా ఎటువంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో ఏపీ ప్రభుత్వ పెద్దల నుంచి సైతం ఎన్టీఆర్ కు ఎటువంటి ఇబ్బందులు లేవు. జూనియర్ ఎన్టీఆర్ తో విభేదాలు లేవని.. మంచి సంబంధాలే ఉన్నాయని లోకేష్ చెబుతుంటారు. చాలా సందర్భాల్లో లోకేష్, జూనియర్ ఎన్టీఆర్ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు చెప్పుకున్న సందర్భాలు కూడా అధికం.అయితే టిడిపి ఎమ్మెల్యే వ్యవహార శైలి అభ్యంతరకరంగా ఉంది. సినిమా ప్రదర్శన విషయంలో ఆయన మాటలు.. తెలుగుదేశం పార్టీ మాటలు గానే ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. తారక్ ఫ్యాన్స్ ఆగ్రహానికి గురవుతున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు వైసీపీ నేతలు ఇప్పుడు ఎంట్రీ ఇస్తున్నారు. అరచేతిలో సూర్యుడిని ఆపలేరు అన్నట్టే.. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను అడ్డుకోలేరని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. అయితే ఇప్పటికే ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముసుగులో వైసీపీ నేతలు ఉన్నారని.. ఇటువంటి సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు కూడా సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. లేకుంటే టీడీపీ నాయకత్వానికి, జూనియర్ ఎన్టీఆర్ మధ్య గ్యాప్ పెరగాలని కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుంది. ఇప్పుడు ఆ పార్టీ చేస్తోంది అదే. అయితే ఇది జూనియర్ ఎన్టీఆర్ కు నష్టం జరుగుతుంది. అంతకుమించి తెలుగుదేశం పార్టీకి డ్యామేజ్ జరుగుతుంది. ఇక తేల్చుకోవాల్సింది తెలుగుదేశం పార్టీయే. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## స్టీల్ ప్లాంట్ ప్రవేట్ రణం

### 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

**విశాఖపట్టణం :** విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది.

# ప్రశాంతమైన వీ.కోటకు సహకరించండి..తాసిల్దార్ ఉదయ్ సంతోష్

## సమాజ సేవా సమితి కడప జిల్లా లీగల్ అడ్వైజర్‌గా

### అడ్వకేట్ కొప్పరపు సాయి శివ కేశవ ఎన్నిక.

**కడప, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**



సమాజ సేవా సమితి కడప జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా కొప్పరపు సాయి శివకేశవ ను నియమించినట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ వాంౖదాసి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్‌గా ఎన్నికైన కొప్పరపు సాయి శివ కేశవ మాట్లాడు తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపైన అలుపెరగని పోరాటం చేస్తానని సమాజ సేవా సమితి బలోపేత కానికి కృషి చేస్తానని తనను కడప జిల్లా లీగల్ అడ్వైజర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వాంౖదాసి పెంచలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లీబిడ్డ కనబడుటలేదు

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**



కుప్పంమండలం జరుగుగ్రామానికి చెందిన చంద్రలేఖ 28 సం" తన పది నెలల కొడుకుతో కలిసి కనబడటం లేదని కుటుంబ సభ్యులు కుప్పం పోలీసులకు కంప్లైంట్ చేశారు. మూడురోజుల క్రితం చంద్రలేఖ అదృశ్యం కాగా కుటుంబ సభ్యులు వెతికిన ఫలితంలేకుండా పోయిందని, దీంతో పోలీసులకు కంప్లైంట్ చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శంకరయ్య తెలియచేశారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే కుప్పం 9440900733, ఎస్ఐ 8074927671, 9985606088, నెంబర్‌కు తెలియజేయాలని కోరారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న

## కృష్ణ మిల్క్ యూనియన్ విజయ డైరీ బృందం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 19:**

బోయకొండ గంగమ్మ పాడి రైతులను, విజయ డైరీనీ అభివృద్ధి వైపు నడిపించాలంటూ చిత్తూరు జిల్లా కృష్ణ మిల్క్ యూనియన్ విజయ డైరీ క్షేత్ర సిబ్బంది అమ్మవారిని వేడుకున్నారు. మంగళవారం నాడు వారు చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మేనేజర్ గంగాధర్ సమక్షంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జంతు బలులు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సంస్థ అభివృద్ధికి పాడి రైతులు ఎంతగానో తోడ్పడుతున్నట్టు తెలిపారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలు పండి పాడి రైతులు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కనుమల దొడ్డి మేనేజర్ టిఆర్ మోహన్, యాదమరి మేనేజర్ నరేష్, పలమనేర్ మేనేజర్ శంకర్ బాబు, వి కోట మేనేజర్ సివి సుబ్రహ్మణ్యం, క్షేత్ర సిబ్బంది యువరాజు, నాగరాజు, అనిల్, కార్తీక్, జగదీష్, బాలాజీ, జయన్న, శరత్, ఎస్ఎం కృష్ణమూర్తి, సత్య కుమార్ పాల్గొన్నారు.

## మండల సాధారణ సర్వసభ సమావేశం

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు19:**



రేణిగుంట మండలంలోని ప్రతి పంచాయతీలో జరిగే గ్రామసభలో అధికారులు ప్రోటోకాల్ పాటించ డంలేదని రేణిగుంట మండలం ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.రేణిగుంట మండల ప్రజా పరిషత్ సమావేశ కార్యాల యంలో మంగళవారం మండల అధ్యక్షులు కలపాటి హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. గాజులమండ్యం సర్పంచు రమేష్, ఎంపీటీసీ సభ్యులు వెంకటరమ ణారెడ్డి, ధనంజయ రెడ్డి, ఆనందరావు ప్రధానంగా రెవెన్యూ సంస్థలపై చర్చించారు. రెవెన్యూ అధికారులు ఇల్లు పోల్చడంలో పేదల పట్ల ఆలోచించే నిర్ణయం తీసుకోవాలని ఏకపక్షనిర్ణయాలు తీసుకో వద్దని డిమాండ్ చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని

## కలిసిన మాజీ ఎమ్మెల్యే చింతల

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**



అన్నమయ్యజిల్లా పీలేరు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, అన్న మయ్యజిల్లా రాజంపేటకు విచ్చేసిన సందర్భంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీలను పూరిస్థాయిలో ఏ ఒక్కటి అమలు చేయ లేదన్నారు ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## వినాయకచవితి మండపాలకు

## పోలీసుల అనుమతి తప్పనిసరి

### రాళ్లబూదుగూరు ఎస్.ఐ.నరేష్

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 19:**



కుప్పం నియోజకవర్గం వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతిపురం మండలంలో గణేశ్ మండపాలు ఏర్పాటు చేయాలను కునే వారు, ముందుగా రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్, ఎస్.ఐ. నుండి తప్పనిసరిగా అనుమతిపొందాలి. అనుమతి లేకుండా గణేశ్ మండపాలు ఏర్పాటు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుంది. కావున, ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించి, గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరపగలరని తెలియజేస్తూ, అలాగే, శాంతిపురం మండల పరిధిలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలి. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేయడమైనది. హెల్మెట్ ధరించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.నరేష్ హెచ్చరించినారు.

### ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే... కఠినచర్యలు తప్పవు..సిఐ సోమశేఖర్..

**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 19:**



పలమనేరు నియోజకవర్గంలోని వీ.కోట పట్టణం,మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతమైన వీ.కోటలో ప్రశాంతంగా ప్రజలు జీవనం సాగించేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని తాసిల్దార్ ఉదయ సంతోష్ కోరారు. మంగళవారం వీకోట వెలుగు కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిఐ సోమశేఖర్ రెడ్డి నేతృత్వంలో వీ.కోట పట్టణ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోటలో అనూహ్యమైన ఘటనలు చోటుచేసుకుని అల్లర్లకు పాల్పడిన ఘటన జరిగి ఏడాది అయిన నేపథ్యంలో గత అనుభ వాలను నెమరేసుకున్నారు. ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృత్తం కాకూడదని, వర్గ, వర్ణ, కుల, మతాలకతీతంగా వీ.కోటలో వర్తక, వాణిజ్య, శ్రామిక,కర్షక వర్గాలందరూ ఐక్యంగా ఉంటున్నారని, ఈ వాతావరణాన్ని ఇలాగే కొనసాగించా లని టిడిపి మండల అధ్యక్షులు రంగనాథ్ ఆకాంక్షించారు. హిందూ ముస్లిం సోదరుల ఇళ్లల్లో ఏ పండగ వచ్చిన ఒకరినొకరు ఆహ్వానించుకుని గౌరవించుకునే సంప్రదా యం నేటికీ వీకోట మండలం కొనసాగు తుందని మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు తెలిపారు. ఎవరో పట్టణానికి కొత్తగా వచ్చిన కొందరు అల్లరి మూకల కారణంగా చోటు చేసుకున్న ఘటనలు పునరావృతం కాకుండా ఎవరికి వారు వారి వర్గాల ను అదుపు చేసుకోవాలని కోరారు. ఎప్పటినుంచో మసీదు ప్రాంగణానికి అటు...ఇటుగా...డప్పు వాయిద్యాల ను వాయించడానికి పూర్వపు పెద్దలు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు వాటిని కొనసాగిస్తామన్నారు. అయితే హద్దుల విషయంలో ఉన్న సందేహాలను నివృత్తి చేసి అధికారులు వాటిని గ్రామ పెద్దల సమక్షంలో తిరిగి పునః ప్రతిష్టించాలన్నారు. అలాగే వీ.కోటపట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన మాడవీధుల్లో మాంసపు విక్రయ దుకాణాలుకొనసాగుతున్నాయని వాటిని మాడవీధులకు దూరంగా ఉంచే లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న వినాయక చవితిని పుర స్కరించుకుని వినాయక విగ్రహాల ఏర్పాటు పట్టణంలో నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లపై చర్చించారు. ఎదుటివారిమనో భావాలను దెబ్బతీసేలా సోషల్ మీడియా ప్రసారం ,మాధ్యమాల్లో హల్చల్ చేసే మెసేజ్ లపై కఠిన చర్యలు తప్పుమని వీ.కోట పట్టణ పోలీస్ స్టేషన్ వలయాధికారి సోమశేఖర్ హెచ్చరిం చారు. అన్ని వర్గాలు ఐక్యంగా ఉన్నామని చాటే దుకు రానున్న కాలంలో యువతకు ఆదర్శంగా నిలిచేలా హిందూ, ముస్లిం పెద్దలందరూ సఖ్యతతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై జావే ద్బాషా, ఎంపీడీవో ఈశ్వరం్ న్, గ్రామ పెద్దలు, వి.కోట పట్టణ పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మ

### కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్




**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 19:**

ఎన్నికల కమిషన్ బిజెపిచేతిలో కీలుబొమ్మగా మారి పోలింగ్ వ్యవస్థను తారు మారు చేసిందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రమేష్ తెలిపారు. మంగళవారం రాత్రి పుల్లూరు క్రాస్‌రోడ్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రమేష్ బాబు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు దొంగ ఓట్లు ను సృష్టించే దొంగ చాటుగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వాన్ని గద్దించాలి మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ క్యాండిల్ ర్యాలీ, పుల్లూరు క్రాస్ నుంచి మండల కార్యాలయం వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ రాజు, గోవర్ధన్, బండ్ల సుబ్బరాయలు, మోహన్ గోవింద కుప్పయ్య, జై చంద్ర వెంకటేష్ యుగంధర్ నాయుడు, నరసింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు ఎమ్మెల్యేను కలిసిన తాపీ మేస్త్రీలు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు19:**

పలమనేరు తాపీమేస్త్రీలు శాసనసభ్యులు అమర్నాథ్‌రెడ్డి, నిస్థానిక కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. పుంగనూరు ప్రాంతానికి చెందిన ఓ కాంట్రా క్టర్ కారణంగా తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన తెలియజేశారు. తక్కువ ధరకే పనులు చేయిస్తామని నాసి రకం పనులతో ప్రజలను ఏమార్చుతున్న ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై తన వంతు సహకారం మీకు ఉంటుందని అయితే మేస్త్రిలందరు ఐక్యంగా ఉంటూ యూనియన్‌గా ఏర్పాటై ఒక్కమాటపై అందరు ఉంటూ సమస్యలపై పోరాడాలని వారికి తెలియజేశారు. ఎప్పుడు ఈ అవసరంవచ్చిన మీకు అండగా నిలుస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

### మహిళా కార్మికులకు శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు స్పష్టీకరణ

**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్19:**



తిరుపతిజిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు. శ్రీసిటీలో పెక్స్ ఇండియా కంపెనీ, అపోలో టైర్స్ కంపెనీలలో శ్రీసిటీ పోలీసుల అవగాహన కార్యక్రమం. సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు అఘాయిత్యాల పై రక్షణ కోసం ప్రభుత్వం కల్పించిన శక్తియాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు స్పష్టం చేశారు .శ్రీసిటీలోని పెక్స్ ఇండి యా కంపెనీ, చిన్నపాండూరులోని అపోలో టైర్స్ కంపెనీలలో శ్రీసిటీ సీఐ బీవీ శ్రీనివాసులు ఎస్సై అరుణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కంపెనీలలో పనిచేసే మహిళా కార్మికులకు మహిళలపై జరిగే నేరాలు, శక్తి యాప్, సైబర్ నేరాలు రోడ్డు భద్రత, గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యా లుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం చేసేవారిపై తమకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును పరిరక్షించాలి

### హద్దులను గుర్తించి ఆక్రమణలు చూడాలి

### ప్రజలకు, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలుతీసుకోవాలి

### చెరువు కట్టను తవ్వేయడంపై అధికారులపై ఆగ్రహించిన ఎమ్మెల్యే

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు19:**



పలమనేరుకు తలమానికమైన పెద్ద చెరువును పరిరక్షించాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆక్రమణదారుల కోసం అధికారులు చెరువుకు గండి కొట్టి చెరువులోని నీటిని రైతుల పంట పొలాల్లోకి వది లేసారని పత్రికలలో రావడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దీంతో మున్సిపల్ రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో మంగళ వారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుకు గండి కొట్టడానికి గల కారణాన్నిమున్సి పల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు ఆయకట్టు ప్రాంతంలోని పలు వురి ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో నీటిని మళ్లిం చినట్లు తెలిపారు. అయితే దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నీటిని మల్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ కట్టను తవ్వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పట్టణ ప్రజలకు, ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే కట్ట మరమ్మతు పనులు పునరు ద్ధరించి సప్లై ఛానల్ ద్వారా నీటిని తరలించే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధి కారులకు సూచించారు. అందుకోసం అవ సరమైన నిధులను వెంటనే తెప్పించేందు కు కృషి చేస్తానని ఆ దిశగా రెవిన్యూ అధికారుల సహకారంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక చెరువు ఆక్రమణలకు గురి కాకుండా వెంటనే హద్దులను గుర్తించి పరిరక్షించాలన్నారు. ఈ సమా వేశంలో తహసిల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ. రమణారెడ్డి, ఇరిగేషన్ డిఈ చొక్లానాయక్, ఏఈ లక్ష్మీనారాయణ లతో పాటు మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## అంగన్వాడి వర్కర్స్‌కి శిక్షణ కార్యక్రమం



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 19:**

వరదయ్యపాలెం మండలం లోని హెచ్ డబ్ల్యు అంగన్వాడీ కేంద్రంలో ప్రజాప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్స్‌కు పూర్వ ప్రాథమిక విద్య పైన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ పరిజ్ఞానం, భాష ఆటలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా చెంచురామిరెడ్డి, సుబ్రహ్మణ్యం నాగరాజు శిక్షణ ఇవ్వడం జరిగినది. తర్వాత ఐసిడిఎస్ సిడిపిఓ దేవకుమారి పిల్లలలో మానసిక, శారీరక, మేధా అభివృద్ధి కొరకు,పిల్లల్లో దాగివున్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది, అంగన్వాడిపిల్లలు ప్రాథమిక పాఠశాలలో చేరే సమయానికి రావలసినటు వంటి విద్యాస్థాయి అందుకునే విధంగా పిల్లలకు, ఈ శిక్షణ కార్యక్రమం ఉపయో గపడుతుందని తెలియజేయడం జరిగినది. తర్వాత అంగన్వాడి సూపర్వైజర్లుయ మునా, జ్యోతి శిల్పమాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం మాఅంగన్వాడీ టీచర్లకు మార్గద ర్శకంగా ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి ఓంకార్, ఈశ్వరయ్య వేణుగోపాల్ అంగనవాడి వర్కర్స్ 48 మంది పాల్గొనడం జరిగినది.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### గోడ పత్రికలను విడుదల చేసిన సిపిఐ నాయకులు

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు19:**



భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో జరగనున్నయని ఈ మహాసభలు జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండల కేంద్రంలో గోడపత్రికలను విడుదల చేశారు. స్వయంగా నాయకులే గోడలకు పత్రికలను అంటించడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయలక్ష్మి రేణిగుంటమండల కార్యదర్శి వై ఎస్ మణిలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని దున్నేవాడికి భూమి కావాలని ఇల్లులేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కార్మిక హక్కులు కాపాడాలని భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అనేక పోరాటాలకు నాయకత్వం వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొ ట్టండి అని ఉత్తర ప్రగల్భాలు కలిసిన మంత్రి లోకేష్ నేడు స్మార్ట్ మీటర్ లను శరవేగంగా పెట్టే పనిలో విద్యుత్ బారాలను ప్రజలపై మోపేపని లోనిమగ్నమయ్యారని వారు అన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు సాగించిందన్నారు. వాటన్నింటిని 28వ రాష్ట్ర మహాసభలలో సమీక్షించుకొని రానున్న కాలంలో రాబోయే మూడు సంవ త్సరాల కాలంలో చేపట్టాల్సిన పోరాట కార్యక్రమాలకు ఈ మహాసభ రూపకల్పన చేస్తుందని అలాగే 23వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున రేణిగుంట నుండి కార్మిక వర్గం పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, కార్తీక్, సుబ్బరాజు, సెల్వ, శివగామి, మనీ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143